దోమల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

మండలంలోని మాచవరం-3 సచివాలయ పరిధిలో కుమ్మరి వీధి, ఇసుకపూడి గ్రామంలో తురకల దొడ్డిలలో అంబాజీపేట పిహెచ్ సి ఆధ్వర్యంలో దోమల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పిహెచ్‌సి సిహెచ్‌ఒ బి.అప్పారావు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం లక్ష్మీబాయి, ఎమ్ఎల్ హెచ్‌పి సిహెచ్‌యు.టీనా, ఆశా వర్కర్స్, ఇసుకపూడి మణి కాంత, ఎంపిహెచ్ఎ ఎంవి.మురళీకృష్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిహెచ్‌ఒ అప్పారావు

గణతంత్ర వేడుకలపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నద్ధతపై రెండోసారి అధికారులతో స్థానిక కలెక్టరేట్ నందు శుక్రవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సమీక్ష సమావేశం సమీక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా స్థాయి అధి కారులను ఆదేశించారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయి అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయా లన్నారు. ప్రతి అంశంలో సమయపాలన పాటిస్తూ ఈవెంట్లను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు .ఉదయం 9 గంటలకు జిఎంసి బాలయోగి స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభం కావాలని ఆదేశించారు. జెసి కార్యక్రమాలను పూర్తిగా పర్యవేక్షిస్తారన్నారు. వేడుకలు నిర్వహణపై ఎవరికైనా సందేహాలు ఉన్నట్లయితే జెసి నివృత్తి చేస్తారని తెలిపారు. ఇప్పటికే శాఖల వారీగా విధులు బాధ్యతలు అప్పగిస్తారన్నారు. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. జీరో పేదరిక నిర్మూలన ఇతివృత్తంపై జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, జిల్లా గృహ నిర్మాణ సంస్థ, జిల్లా ముఖ్య ప్రణాళిక విభాగం అధికారులు ఒక శకటాన్ని మూడు విభాగాల సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉద్యాన శాఖ సంయుక్తంగా ఉపాధి ఉద్యోగ అవ కాశాల కల్పన ఇతివత్తం పై ఒక శకటాన్ని సంక్షేమ కార్యక్రమాలకు అద్దం పట్టే విధంగాను రూపొందించాలనారు. చేనేత జౌళి శాఖ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు జీవనోపాదులు పెంపుదల ఇతివృతంపై సంక్షేమ కార్యక్రమా లపై ఒక శకటాన్ని రూపొందించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు స్వచ్ఛఆంధ్ర, అన్న క్యాంటీన్లు ఇతివృత్తంపై ఒక శకటాన్ని, ట్రాన్స్‌కో విభాగం వారు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై ఒక శకటాన్ని, జిల్లా మత్స్యశాఖ ఒక శకటాన్ని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఒక శకటాన్ని, వైద్య ఆరోగ్య శాఖ 104 సంచార వైద్య సేవలు 108 అత్యవసర వైద్య సేవలు అంశంపై ఒక శకటాన్ని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పల్లె పండుగ ఇతివృత్తంపై మరొక శకటాన్ని, వెరసి 9 శకటాలను రూపొందించాలని ఆదేశించారు. ఈ శకటాల ప్రదర్శనలో స్వర్ణాంధ్ర విజన్- 20247 పది ప్రాధాన్యత అంశాలు కూడా ప్రతి బింబించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు భారత గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధుల స్వాతంత్ర్య సమరయోధులు, అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఉదయం వేడుకలకు సాయంత్రం ఐదున్నర గంటలకు కలెక్టరేట్ నందు నిర్వ హించే ఐటి కార్యక్రమానికి ఆహ్వానించాలని ప్రొటోకాల్ మేరకు అహ్వాన పత్రికలు అందిం చాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ. జిల్లా శాఖ అధికారుల ఆధ్వర్యంలో వారి వారి ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీ, ఒక క్రమబద్ధంగా నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, వివిధ శాఖ లకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ ఉద్యోగులు విధులు, బాధ్యతల నిర్వహణతో పాటు గా ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాలని జెసి టి.నిషాంతి సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ ఉద్యోగులతో ఆమె సమావేశం నిర్వ హించి విధి నిర్వహణలో సమస్యలు, పని ఒత్తిడి ఆరోగ్య భద్రత జీవనశైలి అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా మాట్లా డుతూ నిత్యం పని ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాయామంతో పాటు మంచి జీవనశైలి కొరకు ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇతర వర్గాల మారి మాదిరిగానే అనేక రకాల ఆరోగ్య సమస్య లను ఎదుర్కొంటారని అన్నారుర. వీటిలో మధుమేహం అధిక రక్తపోటు మానసిక ఆరోగ్య సమస్యలు ము ఖ్యమైనవన్నారు. నేటి ఆధునిక యుగంలో జంక్ ఫుడ్‌లు తినడం వల్ల ఆరోగ్య భద్రతకు ముప్పు వాటిల్లుతోందన్నారు. పని ఒత్తిడి కుటుంబ సమస్యలు ఆర్థిక సమస్యలు వంటి కారణాలవల్ల ఉద్యోగులు ఒత్తిడికి గురవుతార న్నారు. ఉద్యోగులు శారీరక, మానసిక సామాజిక కుటుంబ సంక్షేమాన్ని పరిగణనలో తీసుకోవడం ద్వారా మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించేం దుకు అవకాశాలు మెరుగవుతాయన్నారు.ఉద్యోగులు ప్రజానీకానికి సేవలు చేయడంతో పాటుగా రాష్ట్ర అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తారన్నారు. సమయపాలన పాటిస్తూ విధి నిర్వహణ లో అంకిత బావ జవాబు దారీతనంతో పనిచేస్తూ ఉన్నత స్థాయి అధికారు ల మన్ననలను పొందాలన్నారు. ఉద్యోగులకు మెరుగైన జీవన ప్రమాణాలు పాటిస్తూ పని ఒత్తిడిని తగ్గించుకుంటూ మెరుగైన జీవన శైలి అలవర్చుకోవాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించ డానికి క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు నిర్వ హించుకోవాలన్నారు. ఉద్యోగ ఒత్తిడిని తగ్గించ డానికి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి వ్యాయామం యోగాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు వురు ఉద్యోగుల పని ఒత్తిడి. ఆరోగ్య భద్రత, మంచి ఆహారపు అల వాట్లు, జీవనశైలికై వ్యాయామం, యోగ వంటి వాటి ద్వారా తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. డిఆర్ఒ బిఎల్ఎన్ రాజకుమారి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు రీ సర్వే తదితర పనులు నిర్వ హిస్తూ ఇటీవల కాలంలో ఎంతో పని ఒత్తిడికి గురి అవుతున్నారని అన్నారు. పని ఒత్తిడిని అధిగమించేందుకు రోజువారీగా ఎంతో కొంత సమయాన్ని ఆరోగ్య భద్రతకై కేటాయిస్తూ వ్యాయామం యోగా వంటి కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాల న్నారు. రెవెన్యూ ఉద్యో గుల ఆరోగ్యం పట్ల జెసి శ్రద్ధ వహించడం అభినం దనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి విధులు ఎంత ముఖ్యమో వ్యక్తిగత ఆరోగ్యం కుటుంబ సంక్షేమం కూడా అంతే ముఖ్యమని ఆరోగ్యాలు కాపాడుకుంటూ విధులు బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులకు విధి నిర్వహ ణలో ఇబ్బందులు ఉన్న ట్లయితే ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తెచ్చి తగు పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీ విశ్వేశ్వర రావు, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకష్ణ, ఉప తహశీల్దారు చినబాబు సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నజెసి టి.నిషాంతి

సాంకేతిక సిబ్బంది సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండల విద్యాశాఖ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఐటి సిబ్బంది సేవలు ప్రశంసనీయమని డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని సెమినార్ హాలులో జిల్లా స్థాయి పిఎఫ్ఎంఎస్ ఆపరేషన్స్‌పై మండల స్థాయి ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల శిక్షణలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం జరిగిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఇఒ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సాంకేతిక సిబ్బంది మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుని, విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన ఆదేశాలను క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా అమలయ్యేందుకు సాంకేతిక సిబ్బంది తమ వంతు సహకారాన్ని అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమా వేశంలో సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు పి.రాంబాబు, డాక్టర్ ఎంఎకె భీమారావు, ఎంవివి సత్యనారాయణ, సమగ్ర శిక్షా ఎఎస్ఒలు డి. తాతారావు, నారాయణరావు, ఎపిఒలు ఆదినారాయణ, సూర్య నారాయణ, ఆఫీస్ సబార్డినేట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ సలీంబాషా

డ్రైవర్ల కృషి అభినందనీయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్లు చేసే కృషి అభినందనీయమని జిల్లా శెట్టిబలిజ సంఘం గౌరవాధ్యక్షులు రాయుడు చంద్రరావు కొనియాడారు. శుక్రవారం వెంకటాయపాలెంలో డ్రైవర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రబాబు డ్రైవర్ల అందిస్తున్న సేవలను, ఆర్‌టిసి వారు చేస్తున్న కషిని కొనియాడారు. అనంతరం ఆర్‌టిసి డ్రైవర్ కాంద్రేగుల శివ గణేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కెమెరా వైద్యులు శ్రావణి, ఎన్ మూర్తి, కడలి రాంపండు, ప్రసాద్, వెంకటాయపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత ప్రయాణికులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి రామచంద్రపురం

స్థానిక శ్రీ రాజారత్న కిట్స్ కళాశాలలో శుక్రవారం జాతీయ భద్రత వారోత్సవాలు సందర్భంగా రహదారి భద్రతపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అర్. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అజాగ్రత్తగా వాహనాల నడపటం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. తక్కువ వయసున్న యువకులకు వాహనాలు నడపకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.వంశీ పవన్‌కుమార్, సిఇఒ రామారావు, ఎఒ ఎఎస్‌వి.రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సదస్సులో ఎంవిఐ రాజేంద్రప్రసాద్‌కు సత్కారం

లయన్స్ క్లబ్‌లో కంటి ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక లయన్స్ క్లబ్ నందు లయన్స్ వెదులపల్లి సత్యనారాయణమూర్తి ఉచిత కంటి ఆసుపత్రిని ఐపిఎంసిసి లయన్ అనిల్ కుమార్ జైన్ పున:ప్రారంభించారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమం అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. అమలాపురం లయన్స్ క్లబ్ నందు ఐవిజన్ ప్రతి బుధవారం, శుక్రవారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఉచితంగా చెక్ చేసి అవసరమైన వారికి కంటి ఆపరేషన్ , కళ్లజోళ్లు కావలసిన మందులు ఉచితంగా అందజేస్తారని ఐ ట్రస్ట్ ఛైర్మన్ లయన్ యరమిల్లి విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐ ట్రస్ట్ కార్యదర్శి లయన్ పచిగోళ్ల చిన్న రామస్వామి, ఐ ట్రస్ట్ కోశాధికారి లయన్ జంపన సుమన్ వర్మ, లయన్స్ బిల్డింగ్ ట్రస్ట్ ఛైర్మన్ లయన్ సుగ్గ గోపి, లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ మద్దెల వెంకటేశ్వరరావు, లయన్ గుమ్మల్ల తాతయ్య కాపు, లయన్ జంగా రాజేంద్రకుమార్, లయన్ సుధా గణపతి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కంటి ఆసుపత్రి ప్రారంభిస్తున్న ప్రముఖులు

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామ మార్కెట్లో ఆక్రమణల తొలగింపు శుక్రవారం కొనసాగింది. గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానంతో సర్పంచ్ కొత్తపల్లి అరుణ గ్రామ కార్యదర్శి పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి రథోత్సవం జరిగే ఈ మార్కెట్ రోడ్డు 30 ఏళ్లగా ఆక్రమణలకు గురై ప్రజలు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆక్రమణల తొలగింపు నిర్ణయాన్ని గ్రామస్తులు స్వాగతిస్తున్నారు. మార్కెట్లో సరుకులుకునేందుకు సైతం వెళ్లేందుకు దారి మార్గం లేకపోవడంతో గ్రామస్తులు సంతకు వచ్చే పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆక్రమాలలో తొలగింపు అనివార్యమైంది. ఆక్రమణలు తొలగించడం వెంటనే ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమయాతం అవుతున్నారు.

ద్రాక్షారామ మార్కెట్లో తొలగించిన ఆక్రమణలు

ఘనంగా బాలికల దినోత్సవం

అమలాపురంలో సేవ్ గర్ల్ అంటూ విద్యార్థినుల ప్రత్యేక ప్రదర్శన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు తదితర చోట్ల బాలికల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

అమలాపురం: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యానిధిలో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా బాలికలందరికి వారి హక్కులు, విలువలపై అవగాహన కల్పించి వారి ఆరోగ్యం, విద్య, ఆవశ్యకతను గురించిన విషయాలు చర్చించారు. కార్యక్రమంలో విద్యానిధి ఛైర్మన్ ఎబి.నాయుడు. కరస్పాండెంట్ శ్యామల మహాలక్ష్మి, ప్రిన్సిపల్ నాగ మాధవి, వైస్ ప్రిన్సిపల్ ఆంటోని, చిత్రకళ ఉపాధ్యాయులు రమేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, మాచర జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో ఐసిడిఎస్, శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, వాసంశెట్టి సునీతలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు బి.వెంకటలక్ష్మి, ఐ.మాణిక్యం పాల్గొని మాట్లాడుతూ బాలికలు చదువులతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలు, లింగ వివక్ష, సంపూర్ణ ఆరోగ్యం బాలికలు అక్రమ తరలింపులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. అనంతరం బాలికలకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామంలో బాలికలచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగర, మాచర పాఠశాలల హెచ్‌ఎంలు అంగర రాజు, ఎస్.రమాదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, మాణిక్యం శ్రమ స్వచ్ఛంద సభ్యులు, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ హెల్త్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

రావులపాలెం: అంగన్‌వాడీల ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం రావులపాలెం, ఊబలంక, గోపాలపురం గ్రామాల్లో కొత్తపేట ఇంచార్జ్ సిడిపిఒ గజలక్ష్మి ఆదేశాలతో సెక్టార్ సూపర్ వైజర్లు నాగసత్యవేణి, హిమశ్రీ, ఫాతిమా ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా ఉన్నతపాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. సూపర్ వైజర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బేటీ బచావో బేటీ పడావో అనే నినాదం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఉన్నత పాఠశాలలో పలు అంశాలపై కిశోర బాలికలకు చట్టాలు గూర్చి అవగాహన కల్పించారు. బాలికలు ప్లేకార్డులు ప్రదర్శించి నినాదాలు చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, అధిక సంఖ్యలో కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

ఆలమూరు: స్థానిక, కొత్తపేట న్యాయస్థానాలలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పని చేస్తున్న ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బూసి విద్యా ప్రసన్న జాతీయ బాలికల దినోత్సవం సందర్భ కండ్రిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి భోజన ప్లేట్లు, వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు అందించిన విద్యా ప్రసన్నని పాఠశాల సిబ్బంది అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అద్దరి శ్రీనివాసరావు, సహోపాధ్యాయులు పిల్లి రాంబాబు, ముప్పిరి వెర్రియ్య, దిడ్డి రాము , నెల్లి చిన్న, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మేడపాటి అరవాలమ్మ, పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఊబలంకలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సూపర్ వైజర్లు

కండ్రిక పాఠశాల్లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎజిపి విద్యా ప్రసన్న

కపిలేశ్వరపురం మండలం మాచరలో విద్యార్థినుల ర్యాలీ



ప్రభుత్వ నిర్ణయంపై కేబుల్ ఆపరేటర్ల హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

కూటమి ప్రభుత్వం నిర్ణయంపె మండల కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ హర్షం వ్యక్తంచేసింది. నర్సిపూడిలో మండల కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆపరేటర్ల సంఘ సభ్యులు పసలపూడి సీతారామయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కేబుల్ ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కేబుల్ వ్యవస్థ పటిష్టతకు జీవం పోసేందుకు చర్యలు చేపడుతున్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, ఎపి ఫైబర్ ఛైర్మన్ జివి.రెడ్డికి ఎపి రాష్ట్ర కేబుల్ ఆపరేటర్లందరూ రుణపడి ఉంటామన్నారు. కేబుల్ ఆపరేటర్లపై ఉన్న రూ.100 కోట్లు పెనాల్టీలను రద్దుచేసి, ప్రతి నెల సెటాప్ బాక్స్ పై వసూలు చేస్తున్న రూ.59 అద్దె విధానాన్ని ఉపసంహరిస్తున్నట్లు వారు ప్రకటించడం వెంటిలెటర్ పై ఉన్న కేబుల్ వ్యవస్థకు జీవం పోసినట్లే అవుతుందన్నారు. అనంతరం లోకేష్, జివి.రెడ్డి చిత్రపటాలకు వారంతా శుక్రవారం క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో మండల కేబుల్ ఆపరేటర్ల అధ్యక్షుడు మద్దిరెడ్డి మాణిక్యాలరావు, వంటిపల్లి సురేష్ చౌదరి, మల్యాల శ్రీనివాస్, దియ్యన పెదకాపు, చెల్లబోయిన నాగేశ్వరరావు, ఈతా పెదకాపు, దూలం ప్రవీణ్, గుత్తుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విజేతలకు పలువురి అభినందన

అంబాజీపేట హైస్కూల్ విద్యార్థులతో ఎస్ఎంసి ఛైర్మన్

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల అమలాపురంలో కోనసీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం పేరిట జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం విజేతలకు పలువురు అభినందనలు తెలిపారు.

అంబాజీపేట: అమలాపురంలో నిర్వహించిన క్రీడా పోటీలలో అంబాజీపేట హైస్కూల్ వివిధ విభాగాలత్లో క్రీడాకారులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన సందర్భంగా క్రీడాకారులను ఎస్‌ఎంసి చైర్మన్ పితాని త్రిమూర్తులు, వైస్ చైర్మన్ బండారు అమ్మాజీ లు శుక్రవారం అభినందించారు. అనంతరం విజేతలకీ కలిపి కప్, ప్రశంసా పత్రాలు, మెడల్స్, స్పోర్ట్స్ టీషర్టులు బహూకరించారు. శిక్షణ ఇచ్చిన పీడీ కుంపట్ల ఆదిత్య, క్రీడాకారులను హైస్కూల్ హెచ్‌ఎం అండ్ ఉపాధ్యాయులు అభినందించారు.

సఖినేటిపల్లి: అమలాపురంలో ఇటీవల కోనసీమ క్రీడోత్సవం- ఆటలతో ఆరోగ్యం పేరిట నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో సఖినేటిపల్లి మండలం మోరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ చాటారు. కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

అయినవిల్లి: జిల్లాస్థాయి కోనసీమ క్రీడోత్సవాలలో భాగంగా ఇటీవల అమలాపురంలో జరిగిన వాలీబాల్ ఫైనల్స్ పోటీలలో అయినవిల్లి మండలం లోని ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్, జెసి, డిఇఒ చేతుల మీదుగా ట్రోఫీని గెలుచుకున్నారు వీరిని వీరి విజయానికి కషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.రమేష్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కె. వెంకట్రావులను జడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్టపర్తి నాగవిజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం ఎన్.గణేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు తదితరులు

మోరి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం

జెవిఎల్ కు విశ్వ ప్రతిభా రత్న అవార్డ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయుడు, శిక్షకుడు, అంగ్ల పాఠ్య పుస్తక రచయితగా పని చేసిన డాక్టర్ జగత వెంకట లక్ష్మీనరసింహారావు(జెవిఎల్)ను విశ్వప్రతిభా రత్నఅవార్డుకు ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు అందినట్లు గ్రహీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఠానేలంక గ్రామానికి చెందిన వారు. ఆయన సేవలకుగాను ఢిల్లీకి చెందిన పిఆర్‌ఎం ఫౌండేషన్ జెవిఎల్‌ను విశ్వ ప్రతిభా రత్న అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును కాకినాడలో అందుకొనున్నట్లు తెలిపారు. నరసింహారావు ఎంపిక కావడంపై జగత జానికి రామయ్య, బాబ్జి, రిటైర్డ్ ఉపాధ్యాయులు జనిపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి -కరప

కరప మండలం పెదకొత్తూరు గ్రామానికి చెందిన బత్తి సూర్యనారాయణ కనిపించడం లేదని కరప పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 20న పొలంలో ఆకు మడిలో నారు తీయడానికి సూర్యనారాయణ బైకుపై ఇంటి దగ్గర నుంచి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో కరప మడికి శివ శంకర్ కరప పోలీస్ స్టేషన్‌లో తన బావ కనిపించడం లేదని చేసిన ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మద్యం తాగి వాహనం నడుపుతున్న ఒకరికి ముమ్మిడివరం కోర్టు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. అంబాజీపేటకు చెందిన ముద్రగడ అప్పన్న కుమార్ మద్యం తాగి వాహనం నడుపుతూ ముమ్మిడివరం పోలీసులకు పట్టుపడ్డాడు. అతని పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా శుక్రవారం ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అతనికి ఐదు రోజులు సాదారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

పలు చోట్ల ఉచిత పశు వైద్యశిబిరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల శుక్రవారం పశు వైద్యశిబిరాలు నిర్వహించార. ఈ శిబిరాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. జిల్లా స్థాయి పశు వైద్య అధికారులు ఈ శిబిరాలను సందర్శించి పాడి రైతులకు పలు సూచనలు చేశారు.

కె.గంగవరం: పాడి రైతులు పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. జనవరి 31 వరకు అన్ని గ్రామాల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని గ్రామాలలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తారన్నారు. పశువులు ప్రమాదంలో మరణిస్తే బీమా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు మూర్తి, సహాయ సంచాలకులు కృష్ణ, ఎంపిపి పంపన నాగమణి, సత్యవాడ గ్రామ సర్పంచ్ సలాది వీరలక్ష్మి వెంకన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: పాడి పశువుల ఆరోగ్యంపై రైతులు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించి పశు వైద్యుల సూచనలు సలహాలతో పాల దిగుబడులను పెంపొందించుకోవాలని జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కె.వెంకటరావు కోరారు. ఎన్.కొత్తపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని డాక్టర్ వెంకటరావు సందర్శించారు. ఉచిత పశు వైద్య శిబిరాల ద్వారా పాడి రైతులకు అందిస్తున్న సేవలను పశు వైద్యాధికారి ఎం.నిరోషాను డాక్టర్ వెంకటరావు అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో 53 పశువులకు రోగనిరోధక టీకాలు వేసి గర్భకోశ పరీక్షలు నిర్వహిం చారు. పశువులకు నట్టల నివారణకు గర్భకోశ వ్యాధులకు ఉచితంగా మందులు అందజేశారు. ఆవులు, గేదెల్లో గర్భకోశ వ్యాధి చికిత్సపై అవగాహన కల్పించారు.రైతులు ఈదరపల్లి శ్రీను రాజు, మల్లాడి వెంకటరమణ, జోగయ్య శ్రీను, ఉప్పలగుప్తం ఏరియా పశువుల ఆసుపత్రి సహాయ సంచాలకులు డాక్టర్ బి. నాగేశ్వరరావు జెవిఒ, డాక్టర్ కె.వి.రామారావు పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

ఆలమూరు: రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిచారించిందని టిడిపి నాయకులు, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ ఉపాధ్యక్షులు చుంద్రు శ్రీనివాస్, పశు వైద్యాధికారి సుభాష్ చంద్ర అన్నారు. మోదుకూరు మండల పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్.అనిత అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని కూటమి నాయకులతో కలిసి వారు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఈనెల 21 నుంచి 30 వరకు పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వైద్య సాయం మందులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పశు వైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, వ్యాధినిరోధక టీకాలు, నత్తల నివారణ మందుల పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహనా సదస్సులు ఈ పశు ఆరోగ్య శిబిరాల్లో నిర్వహిస్తారని తెలిపారు. రైతులు వినియోగించుకుని ప్రయోజనం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయి ప్రసాద్, కూటమి నాయకులు, పాడి రైతులు, వైద్యుల బృందం పాల్గొన్నారు.

ఎన్.కొత్తపల్లిలో పశు వైద్య శిబిరాన్ని సందర్శించిన వెంకటరావు

సత్యవాడలో పశు వైద్య శిబిరంలో పాల్గొన్న మంత్రి సుభాష్

మోదుకూరులో పశు వైద్య శిబిరం వద్ద మాట్లాడుతున్న శ్రీనివాస్

నేడు ఓటరు దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రజలలో ఓటు చైతన్యాన్ని కలిగించనున్నారు. ఈ ర్యాలీ శనివారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా పరిషత్ సెంటర్‌లో ప్రారంభమై కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయం వరకూ సాగనుంది.

క్రెడాయ్ సేవలు అమూల్యం

ప్రజాశక్తి-కాకినాడ

గృహ నిర్మాణంలో క్రెడాయ్ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి పేర్కొన్నారు. క్రెడాయ్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో గృహోపకరణాలు, నిర్మాణ సంస్థలు, డెవలెపర్స్ తదితర సంస్థలు కాకినాడ ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు, గృహ రుణాలు, నూతన పోకడలు తదితర అంశాలపై నిర్మాణదారులు అవగాహన పెంపొందించుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయని, క్రెడాయ్ చేపట్టిన ప్రదర్శన అభినందనీ యమని అన్నారు. నూతన గృహ నిర్మాణదారులు, ఔత్సాహికులు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్రెడాయ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో సుమారు 70 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

సత్యవాడలో రీసర్వే పనులు ప్రారంభం

ఉండ్రాజవరం : ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా మండలంలోని రీ సర్వే పైలట్ గ్రామం సత్యవాడలో శుక్రవారం నుంచి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు ప్రారంభించినట్లు సర్వే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమక్షంలో వారి భూమి హద్దులు చూపించిన ప్రకారం రోవర్ సహాయంతో, రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే బందం ప్రైవేటు భూములను సర్వే చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఎసి బహూకరణ

గోకవరం : గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు తనయులు రాయవరపు శ్రీసాయిగౌతమ్ ఎసిని బహూకరించారు. శుక్రవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వనజాకుమారికి ఎసిని అందించారు. ఈ సందర్భంగా గౌతమ్‌ను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అభినందించారు. వైద్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

మంచుదుప్పట్లో పల్లెలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రోజు రోజుకి శీతాకాలం చలి ప్రతాపం చూపుతోంది. ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పడిపోతున్నాయి. వారం రోజులుగా 20 డిగ్రీలకు లోపు ఉష్ణోగ్రతను నమోదు కావడంతో ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు చలికి వణుకుతున్నారు. ఈ నేపథ్యంలో రాత్రి సమయంలో విపరీతంగా పొగ మంచు అలముకుంటోంది. రెండు రోజులుగా కురుస్తున్న పొగ మంచుకు పల్లెలన్నీ మంచు దుప్పట్లో వణుకుతున్నాయి. శుక్రవారం ఉదయం పొగ మంచుతో రహదారులన్నీ అలుముకున్నాయి. దీంతో 10 గంటల వరకు మెయిన్ రోడ్లు పొగ మంచుతో నిండిపోవడంతో ప్రయాణికులకు, వాహనదారులకు, డ్రైవర్లకు రోడ్డు కనిపించక ఇక్కట్లకు గురయ్యారు. విపరీతమైన చలిగాలులు పొగమంచు అధికం కావడంతో వృద్ధులు తట్టుకోలేకపోతున్నారు. ఇక 10 గంటల తర్వాత ప్రయాణికులకు రోడ్లు అనుకూలంగా మారుతున్నాయి. పొగ మంచుతో రోడ్డు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రయాణాలు మంచు తొలిగేవరకు ఆలస్యంగా ప్రారంభించాలని పలువురు తెలియజేస్తున్నారు.

ఉదయం 10 గంటలకు పొగ మంచుతో మెయిన్ రోడ్డు

కమిషనర్‌ను కలిసిన 'వాడపల్లి' ఆలయ డిసి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న రామచంద్ర మోహన్‌ను శుక్రవారం గొల్లపూడి లో వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ డి సి నల్లం సూర్య చక్రధర్ రావు కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు..

కమిషనర్‌కు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ డిసి

అన్న క్యాంటీన్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పేదలకు అతి తక్కువ ధరకే భోజనం అందించేందుకు ఏర్పాటు చేసిన అన క్యాంటీన్ లో ఆహార పదార్థాలను నాణ్యతా ప్రమాణాల మేరకు అందించాలని నగర పంచాయతీ కమిషనర్ పి రవివర్మ ఆదేశించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ళగేటు సెంటర్ లోని అన్న క్యాంటీన్ ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ తనిఖీలో టోకెన్ల జారీ విధానం, ఆహార నాణ్యత, సిబ్బంది విధుల నిర్వహణ పని తీరు విషయాలను పరిశీలించారు. అనంతరం ఆహారాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఎఇ పివి.సుధాకర్ తో పాటు నగర పంచాయతీ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల సంధిపూడికి చెందిన ఖండవల్లి నాగేశ్వరరావు(47) అనారోగ్యం తో మృతి చెందాడు. పేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబ సభ్యులకు గ్రామ జనసేన కార్యకర్తలు అండగా నిలిచారు. మతుడు నాగేశ్వరరావుకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఆ కుటుంబ సభ్యులకు జనసేన కార్యకర్తల సహకారంతో సమకూర్చిన రూ.27,500 సాయాన్ని సర్పంచ్ తోట భవాని, వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు తోలేటి సంతోషి అంజిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారున. కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న సర్పంచ్ భవాని

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కొత్తపేట క్రిస్టియన్ జెఎసి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం గ్రామంలో నియోజకవర్గ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ మొదటి వార్షికోత్సవ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఎంఎల్ఎను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, ముళ్లపూడి భాస్కరరావు, కోనాల అంబేద్కర్, చిక్కాల సత్యప్రసాద్, పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సత్కరిస్తున్న జెఎసి నాయకులు

300 మంది హమాలీ కార్మికులకు వైద్య సేవలు

ప్రజాశక్తి - సామర్లకోట

హమాలీ కార్మికుల సంక్షేమానికి కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, విజయవాడలోని ఇఎస్ఐ ఆసుపత్రి, అమలాపురంలోని కిమ్స్ ఆసుపత్రుల సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు విజయవాడ రీజనల్ బిజినెస్ హెడ్ కెఎస్ఆర్ చక్రవర్తి తెలిపారు. శుక్రవారం సామర్లకోట మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో హమాలీలకు, లారీ ఓనర్స్, వర్కర్స్ కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి సుగర్, బిపి, కంటి సమస్యలు, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది పాల్గొని సేవలనందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కె.సుధాకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్య, లారీ ఓనర్స్ అధ్యక్షులు పి.దుర్గాప్రసాద్, వైద్యాధికారులు హుస్సేన్, జ్యోతి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి ఎన్నికలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, టిడిపి ఎన్నికల పరిశీలకుడు వేపాడ చిరంజీవి, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాక్సింగ్ విజేత కు ఆర్థిక సాయం అందిస్తున్న మంత్రి సుభాష్

విద్యార్థులకు మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ లో నివాస ఉంటున్న అల్లం రాజేష్ కుమారుడు అల్లం ప్రియదర్శిన్ కార్తీక్ కిక్‌బాక్సింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న శుక్రవారం మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆ విద్యార్థికి రూ.25 వేల సాయం అందజేశారు. అదేవిధంగా గొల్లల చెరువు గ్రామ నివాసిని సూరంపూడి రిషిత చదువుకు ఆమె కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందించలేదు. ఆమె చదువుకు దూరం అవుతుందని స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించి ఆవిద్యార్థినికి రూ.10వేల సాయం అందజేశారు. విద్యార్థిని చదువుకయ్యే ఖర్చులను భరిస్తానని, వివిఎం కాలేజీలో హాస్టల్‌లో చేరుస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - అయినవిల్లి

శానపల్లి లంక గ్రామంలో జరుగుతున్న రైల్వేలైన్ నిర్మాణ పనులను శుక్రవారం అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ రావిరాల మహేష్‌కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా నిర్వాసితులు కోల్పోతున్న భూములు, కట్టడాలపై వచ్చిన అభ్యంతరాల స్థితిగతు లపై రైతులను స్థానికులను అడిగి ఆయన తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ ప్రాంత అభివృద్ధికి ప్రధానమైన జాతీయ రహ దారి రైల్వేలైన్ ఏర్పాటుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు. కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్, అయినవిల్లి తహశీల్దార్ నాగలక్ష్మమ్మ, రైల్వే జెఇ రాహుల్, స్థానిక సర్పంచి పంబల గోపి కుమారి, వారలక్ష్మి నరసింహం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

సమిష్టిగా జిజిహెచ్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిసూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశంలోకాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ పట్టణ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పని చేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఒపి, మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్దీ లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిజిహెచ్‌లోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతో పాటు వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద, నిధులు సమకూర్చుకొని జిజిహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాలో నలుమూలల నుంచి నిత్యం ప్రజలు జిజిహెచ్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నందున మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసి ఎపిపి డే

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఏజెన్సీ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ డే (ఎపిపి)ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ కార్యదర్శి కెవివి. సత్యనారాయణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 ఏళ్ల క్రితం ఎస్ఎస్.ఆలీ అధ్యక్షతన కోల్‌కతాలో ఏజెంట్ల హక్కుల పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా ఉన్న ఏజెంట్లంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని చెప్పి యూనియన్ ఏర్పాటుకు బీజం వేసినట్టు తెలిపారు. ఆనాటి నుంచి నేటివరకు జనవరి 24 ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. బిఎస్.ప్రకాశ రావు, ఎంఎస్.నారాయణ, కె.నాగేశ్వరావు, సిహెచ్.అప్పారావు, సిహెచ్.ప్రసాదరావు, బి.వినోద్ కుమార్, డిఎస్ఆర్.మూర్తి, డి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

నాటక రంగాన్ని ప్రోత్సహిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు అన్నారు. చంద్రమాంపల్లిలో మూడు రోజులపాటు స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలను శుక్రవారం ఇందన జయకృష్ణ కళావేదికపై ముప్పన రామారావు, ఇంధన సుబ్రహ్మణ్యం, ఆప్కో జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు ప్రారంభించారు. అనంతరం సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు ఎస్ఐ వి.మౌనిక, చంద్రమాంపల్లి సర్పంచ్ కురుమళ్ల లోవరాజు, గోపు నారాయణమూర్తి, ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, ఆజాద్ నేషనల్ ఆర్మీ అధ్యక్షుడు కొత్తిం వెంకట శ్రీనివాసరావు మాట్లాడారు. సమాజంలో నాటక రంగం ద్వారా మానవత్వం, మానవ విలువలను పెంపొందే అవకాశం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నాటకాలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఈ సభలో కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి బుజ్జి, సిఎస్ఆర్.మూర్తి తదితరులు ప్రసంగించారు.

9న సైన్స్ ప్రదర్శనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఫిబ్రవరి 9వ తేదీన రామచంద్రపురంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని రేవతి సైన్స్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ సి.కవిత, ఫౌండేషన్ అధ్యక్షుడు కె.శ్రీకృష్ణ సాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి వివిధ కేటగిరీల వారీగా నగదు బహుమతితో పాటు, పుస్తకాలు, సైన్స్ కిట్స్ అందజేస్తామని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొనేవారు తమ వివరాలను జనవరి 31 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్: 9866130320లో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి ఎటువంటి ప్రవేశము రుసుమూ లేదని, ఈ అవకాశాన్ని వినియోగిచుకోవాని ఆయన తెలిపారు.

ప్రకటన
V th Addl. District Judge at Rajahmundry
E.P.No.754/2021, ARC No.430/2019
Between:
M/s Shriram City Union Finance Ltd., Rajahmundry-1, Rep by Regional Manager & GPA Holder Mr D.Rammohan, S/o Lakshmi Narayana, aged 51 years, Rajamahendravaram Zone, Rajamahendravaram, E.G.District. RJCJ
Claimant/..DHR
AND
1.Bokka Ravi Durga Suresh, S/o Surya Chandra Rao, Hindu, age 29 years, VS Lakshmi Engineering College, Assistant Professor, Matlapalem, Kakinada, D.No.5-4-74, Gokhele Center, Near Ramalayam, Amalapuram-533201, E.G.District
2.Bokka Srinivasa Rao, S/o Satya Narayana, Hindu, age 47 years, Employee, Police Department, Designation: Police Constable, Employee Code: 171824, Rajahmundry Urban Police, Posting: Seetanagaram Police Station, Res: D.No.1-116/2, Devangula Vari Street, Near Paper Mill, Rajamahendravaram, E.G.District
..Respondents/JDR's
పై నెంబరులో 2వ జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.30.01.2025 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల సదరు ఇ.పి.ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.శ్రీనివాసరావు,
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి,
24-01-2025 సెల్: 9948520147, 7013850905

గ్రామపంచాయతి కార్యాలయము, చాగల్లు

టెండరు ప్రకటన తేది.18-01-2025

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై సేవలు నిర్వహించు నిమిత్తము సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 29-01-2025వ తేదీన ఉదయం 10.00 గం॥ల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు స్వీకరించి అదే రోజున మధ్యాహ్నం 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీలు వేసిన టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు వేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదు జతపరచవలెను. మిగిలిన వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణ (2025-2026 సం॥) ఏజన్సీ పద్ధతిపై (స్వీపర్లు-28, డ్రైన్ క్లీనర్లు-12, డ్రైవర్లు-5)	45	5000/- ఒకొక్కరికి
2	వీధి లైట్ల రిపేరు నిమిత్తం (2025-2026 సం॥)	2	1000/- ఒకొక్కరికి
3	PWS స్కీమ్ మోటార్ ఆపరేటర్ (2025-2026 సం॥)	11	1000/- ఒకొక్కరికి
4	PWS స్కీమ్ మోటార్ ఫిట్టర్ (2025-2026 సం॥)	1	1000/- ఒకొక్కరికి
5	హెల్పర్ - పైపు లైన్ రిపేర్లు	1	1000/- ఒకొక్కరికి
6	వీధి విద్యుత్ దీపముల విడి సామాగ్రి సరఫరా	1	5000/- ఒకొక్కరికి
7	ప్రజా ఆరోగ్య సామాగ్రి ముగ్గు, బ్లీచింగ్ సరఫరా	1	5000/- ఒకొక్కరికి
8	నీటి సరఫరా, నిర్వహణ సామాగ్రి సరఫరా	1	5000/- ఒకొక్కరికి

సం/- **పంచాయతి కార్యదర్శి**
చాగల్లు గ్రామపంచాయతి

CHANGE OF NAME
I, MUNGANDA MOHANA RAO, S/o. Venkateswara Rao, D.No. 1-132/2, Kavitam, West Godavari District, PIN: 534 338, A.P., I have changed my name from **MUNGANDA MOHAN** (Old Name) to **MUNGANDA MOHANA RAO** (New Name). Hence forth Iam being called **MUNGANDA MOHANA RAO,** S/o. Munganda Venkateswara Rao, for all purpose.

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 542/2020
Between:
Central Bank of India, Sarpavaram Junction Branch, Opposite to Boat Club, Pithapuram Road, Kakinada
...Plaintiff
AND
Padala Babji and another
...Defendants
To:
D-2: Kanchustambham Venkata Satya Prasad, S/o. K.V.Reddy, Business, Prop: Saibhya Agro Storage, Dharmavaram, D.No. 69-317/5A, Nagavanam, Prathipadu Mandal.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 07-2-2025 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.రమాకాంత్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849215992

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 657/2024
Between:
Balireddy Bapi Raju ***...Plaintiff***
AND
Dulla Arjunudu, S/o. Appa Rao, aged 45 years, Business, Near High School, B.C. Colony, Near Anjaneya Swamy Temple, Gadarada Village, Korukonda Mandal, E.G.District.,
...Defendant
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-02-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సలాది శ్రీనివాసరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
21-1-2025 సెల్:9849197731

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-XI AT BALLARI
M.V.C. No.12 of 2024
Between:-
Pakkirappa and another **...Petitioners**
-And-
M.Muruli and others **...Respondents**
To,
Resdondent No.1
M.Muruli S/o Suryanarayana Aged about 43 years Driver of the Lorry No.KA-34/C-7347 R/o Mandapetta village, Rajamandri taluk East Godavari district Andhra Pradesh
NOTICE
As, the above named petitioners have filed the above claim petition against you No.1 and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the death of petitioner No.l's father in the motor vehicle accident, which taken place on 11-07-2023 at about 3-30.p.m. beside bus stop, near Krushi Pattina Sahakara Sangha Katte, Byluvaddigere village, Hosapete taluk. You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on is -25-02-2025 at about 11 00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.
Given under my hand and seal of the court on this 23rd day of January 2025.
(By order of the Court)
(H.Hulugappa Kodalu) Advocate for the Petitioners
Chief Ministerial Officer Prl.Senior Civil Judge CJM at Ballari.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 1272/2017, ఐ.ఎ. 920/2008
ఓ.యస్. 202/2003
Between:
1. శ్రీమతి సత్తి బుల్లి వీరన్న (డైడ్)
2. శ్రీ సత్తి శ్రీనివాసరెడ్డి
3. శ్రీమతి కొవ్వూరి భద్రమ్మ (డైడ్)
-పిటీషనర్లు/ వాదులు
మరియు
1. శ్రీ గుడిమెట్ల కామిరెడ్డి (డైడ్)
2. శ్రీ గుడిమెట్ల వెంకటరెడ్డి & ఇతరులు
-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
టు:
5వ రెస్పాండెంటు: కుమారి గుడిమెట్ల రేవతి, తండ్రి: కామిరెడ్డి, నివాసం: కృష్ణంపాలెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 03-02-2025వ తేదీ ఉదయం 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 03-02-2025
నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:21-01-2025 సెల్: 94403 80773